# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>10.09.2025.</u>**

**<u>మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 03 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు రూ. 5 వేల రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి.భవాని గారు</u>.**

నేరాన్ని కప్పిపుచ్చడానికి చూసిన నిందితుని భార్యకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ. 5 వేల రూపాయలు జరిమానా విధించిన జడ్జి గారు

భవానీపురం పోలీసు స్టేషన్ పరిధిలో ఫిర్యాది తన సొంత ఇంటిలో కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాదికి ఇద్దరు పిల్లలు ఉన్నట్లు, పెద్ద పాప (17 సం) ఇంటర్ చదువుతున్నట్లు, బాబు ఎనిమిదో తరగతి చదువు తున్నట్లు, వారి ఇంటి పక్క పోర్షన్ లో శరత్ కుమార్ అనే వ్యక్తి తన కుటుంబం తో కలిసి ఉంటున్నట్లు ఈ క్రమంలో ది.**<u>08.10.2019</u>** తేదీన ఇంటిలో ఎవ్వరూ లేకుండా బాలిక ఒక్కర్తె ఉన్న సమయంలో అద్దెకు ఉండే శరత్ కుమార్ అక్రమంగా లోనికి వచ్చి బలవంతంగా బాలిక నోరు మూసి చేతులతో బాలిక ప్రయివేట్ పార్ట్ లను తాకుతూ అసభ్యకరంగా ప్రవర్తించినట్లు బాలిక గట్టిగా అరవడంతో ఎవరికైనా చెపితే చంపుతాను అను బెదిరించినట్లు సదరు బాలిక తల్లి దండ్రులకు చెప్పగా, వారు వెళ్లి అడుగగా భార్యా భర్తలు ఇద్దరూ గొడవపడినట్లు, సదరు సంఘటనపై తగిన చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై భవానీపురం పోలీసు వారు క్రైమ్ నెంబర్ **<u>659/ 2019</u>** U/s 448, 354 (A), 506 IPC & sec 8 of POCSO act గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించినారు.

అప్పటి భవానిపురం మహిళా ఎస్.ఐ. కవిత శ్రీ గారు ధర్యాప్తు చేసి ది **<u>23.10.2019</u>** తేదీన నిందితుడైన విజయవాడ విద్యాధరపురం ఏరియాకు చెందిన సిగిరెడ్డి శరత్ కుమార్ (36 సం) ను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం శరత్ కుమార్ భార్య సిగిరెడ్డి సుమ (25 సం) కు 41 నోటీస్ పై అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

విచారణ అనంతరం నిందితుడైన విజయవాడ విద్యాధరపురం ఏరియాకు చెందిన సిగిరెడ్డి శరత్ కుమార్ (41 సం) మరియు శరత్ కుమార్ భార్య సిగిరెడ్డి సుమ (30

సం) ల పై నేరం ఋజువైనందున ది.**<u>10.09.2025</u>** వ తేదీన విజయవాడ POCSO Court, జడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి 03 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల రూపాయలు జరిమాన మరియు అతని భార్య సుమకు 01 సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది. అదేవిధంగా సదరు బాదిత బాలికకు 50 వేల రూపాయలను నష్టపరిహారంగా అందించాలని డిస్టిక్ లీగల్ సెల్ అథారిటీ వారిని ఆదేశించడమైనది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ గడ్డం.రాజేశ్వర రావు గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు భవానీపురం ఇన్స్పెక్టర్ శ్రీ ఉమా మహేశ్వర రావు గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 06 మంది సాక్షులను విచారించడం జరిగింది.

*  *  *